'కోదాడలో వంద పడకల దవాఖాన నిర్మించాలి'


నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు బెజవాడ శ్రవణ్, కౌన్సిలర్ శిరీష, నాయకులు

కోదాడ, డిసెంబర్ 12: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోదాడలో వంద పడకల దవాఖాన నిర్మాణానికి రూ.29 కోట్లు మంజూరు చేసిందని, అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తామే నిధులు మంజూరు చేసినట్టు చెప్పుకుంటుందని, ముగ్గురు మంత్రులు ఆర్భాటంగా దవాఖాన నిర్మాణానికి శిలాఫలకం వేసి ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు బెజవాడ శ్రవణ్, కౌన్సిలర్ శిరీష అన్నారు. ఈ మేరకు గురువారం కార్యకర్తలతో కలిసి శిలాఫలకం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. పరిసర ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది నిరుపేదలు కోదాడ దవాఖానకు వస్తుంటారని, అయితే 16 మంది వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉండగా ముగ్గురే సేవలందించడం శోచనీయ మన్నారు. ప్రసూతి వైద్యురాలు లేక నిరుపేద మహిళలు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ దవాఖానలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. నిరసనలో కుడుముల రవికుమార్, శిరీష, శ్రీను, ప్రతిమ, మరియమ్మ, వేణు, ఉపేందర్, తరుణ్, నాని, బోస్, బాబు, సతీశ్ పాల్గొన్నారు.

అనుమతులు లేని ధాన్యం లారీల గుర్తింపు

- ఆంధ్రాకు తిప్పి పంపిన పోలీసులు

మేళ్లచెర్వు, డిసెంబర్ 12: ధాన్యం లోడుతో ఉన్న మూడు లారీలు ఆంధ్రప్రదేశ్ నుంచి రామాపురం సరిహద్దు మీదుగా గురువారం మండలంలోకి అక్రమంగా ప్రవేశించాయి. లారీలను చెక్‌పోస్టు వద్ద ఆపకుండా వెళ్లడంతో అక్కడి సిబ్బంది స్థానిక తాసీల్దార్‌కు తెలియజేశారు. దీంతో ఎస్ఐ పరమేశ్‌కు తాసీల్దార్ సమాచారం ఇవ్వడంతో లారీలను అడ్డుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనుమతి లేకుండా వచ్చిన ఆ లారీలను తిరిగి ఆంధ్రా సరిహద్దు దాటించినట్లు ఎస్ఐ పరమేశ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఏపీ మహిళ దుర్మరణం

చివ్వెంల, డిసెంబర్ 12: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని వల్లభాపురం శివారులో జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ మహేశ్వర్ కథనం ప్రకారం.. ఏపీలోని కృష్ణా జిల్లా కొండలపాలెం గ్రామానికి చెందిన మెరికనపల్లి ఇందిర (45) హైదరాబాద్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకని ఆర్టీసీ బస్సులో బయలుదేరింది. ఈ క్రమంలో మండలంలోని వల్లభాపురం శివారులో సాయికృష్ణ హోటల్ సమీపంలోని ఛార్జింగ్ పాయింట్ వద్ద డ్రైవర్ బస్సు ఆపాడు. కిందికి దిగిన ఇందిర మూత్ర విసర్జన కోసమని రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తుండగా, హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి అల్లుడు గడ్డం రత్నం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు.

దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే చర్యలు

- ఎస్ఐ నరేశ్

గరిడేపల్లి, డిసెంబర్ 12: దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని ఎస్ఐ చలికంటి నరేశ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని కల్మల్‌చెరువు రోడ్డుపై దమ్ము చక్రాలతో వస్తున్న రైతులకు అవగాహన కల్పించారు. ట్రాక్టర్లకు దమ్ము చక్రాలు తగిలించుకొని వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 12: రాష్ట్రంలోని గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి మాట్లాడారు. గురుకులాలకు పక్కా భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎస్సీ గురుకులంలో వాటర్ ట్యాంక్ లేకపోవడంతో నేరుగా మోటార్ సాయంతో విద్యార్థులు నీటిని వాడుకుంటున్నారని, పాఠశాల సమయానికి స్నానాలు చేయలేని పరిస్థితి ఉందన్నారు. సరిపడా తరగతి గదులు లేవని, విద్యార్థులకు బెంచీలు లేక కింద కూర్చొని పాఠాలు వింటున్నారని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్, నాయకులు శ్రీనునాయక్, వినయ్, శ్రవణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి

- త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లవ్ కుమార్ దేవ్‌కు వినతి

కోదాడ, డిసెంబర్ 12: దేశవ్యాప్తంగా రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఓ శుభకార్యానికి గురువారం కోదాడకు వచ్చిన త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ బిప్లవ్ కుమార్ దేవ్‌కు తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా డీజిల్, పెట్రోల్ ధరలు, టోల్‌గేట్ రుసుంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, పత్తిపాక జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మందులతో క్షయ వ్యాధిని తగ్గించొచ్చు

- హెల్త్ సూపర్‌వైజర్ సైదులు

క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పెన్‌పహాడ్, డిసెంబర్ 12: మండలంలోని అనాజిపురం గ్రామంలో గురువారం క్షయ వ్యాధి పరీక్షల క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ భూతరాజు సైదులు మాట్లాడుతూ.. క్షయ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి తుంపర్ల ద్వారా సంక్రమిస్తుందని తెలిపారు. రెండు వారాలుగా ఎడతెరిపి లేని దగ్గు, తెమడ, రక్తంతో కూడిన తెమడ, ఛాతి నొప్పి, సాయంత్రం పూట జ్వరం రావడం, రాత్రి నిద్రలో చెమట పట్టడం క్షయ వ్యాధి లక్షణాలని తెలిపారు. మందులు క్రమం తప్పకుండా వాడితే క్షయ వ్యాధి తొందరగా నయమవుతుందని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌సీ డాక్టర్ అనూష, ల్యాబ్ టెక్నీషియన్ లింగాల రాజు, హెల్త్ అసిస్టెంట్ రమేశ్, ధనమ్మ, సైదమ్మ, గోవర్ధనమ్మ, జి.సైదమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I, NALLAGANTI SHIVAIAH alias NALLAGANTI SHIVAN (Old Name), S/o. Nallaganti Ramulu, R/o. H.No.4-41, Thripuraram (Vi) & (Mdl.), Nalgonda (Dist) I have changed my Name (New Name) NALLAGANTI SHIVAN, S/o. Nallaganti Ramulu.

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.

NT-338978-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	తొలుమళ్లి: 9182777638

నిబద్ధతతో పనిచేస్తే ఉద్యోగులకు గుర్తింపు

- నీటిపారుదల శాఖ ఎస్ఈ రమేశ్‌బాబు

ఏఈఈల పరిచయ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎస్ఈ రమేశ్‌బాబు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 12: కొత్తగా విధుల్లో చేరుతున్న నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు(ఏఈఈ) నిబద్ధతతో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని నీటిపారుదల శాఖ ఎస్ఈ ఓ.వి.రమేశ్ బాబు అన్నారు. అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కొత్త ఏఈఈల పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని అధికారులతో పాటు సీనియర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి చివరి ఆయకట్టు వరకు నీరందించేలా కృషి చేయాలన్నారు. తప్పకుండా ఫీల్డ్‌కు వెళ్లి సమస్యను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శివ ధరంతేజ్, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ ప్రేమ్ చంద్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజినీర్ వెంకటరమణ, లక్ష్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సత్యనారాయణ, గోనె శ్రీనివాస్‌రావు, రామ్‌కిశోర్, కొమ్ము స్వామి, సత్యనారాయణ, భూక్యా పాండునాయక్, డి.మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

15న జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 12: కబడ్డీ జిల్లా జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికను ఈ నెల 15న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా అడ్‌హక్ కమిటీ చైర్మన్ ఆర్.భూలోకరావు, కన్వీనర్ రత్తయ్య తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే బాలురు 70 కేజీలు, బాలికలు 65 కేజీల లోపు బరువు కలిగి ఉండాలని తెలిపారు. ఎంపికైన వారు త్వరలో జనగామ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహ్మద్ జాని, అల్లం ప్రభాకర్‌రెడ్డి, రామసాని రమేశ్‌నాయుడు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- జిల్లా క్రీడల విభాగం అధికారి రామ్‌చందర్‌రావు

క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న జిల్లా క్రీడల అధికారి రామ్‌చందర్‌రావు

చిలుకూరు, డిసెంబర్ 12: విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా క్రీడల విభాగం అధికారి, మండల ప్రత్యేకాధికారి రామ్‌చందర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ ఆటల పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, పీడీలు సీతారాంరెడ్డి, బ్రహ్మారెడ్డి, రేణుక, ప్రకాశ్, రాము, శోభన్‌బాబు, మట్టయ్య, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయుడికి సన్మానం

శ్రీనివాసచారిని సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

చింతలపాలెం, డిసెంబర్ 12: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు బొల్లవరపు శ్రీనివాసచారి సూర్యాపేట జిల్లా ఉత్తమ గణిత ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా ఎంఈఓ నారపరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ గణిత ఉపాధ్యాయుడిగా శ్రీనివాసచారి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరశెట్టి నారాయణరావు, షేక్ ఉస్మాన్, శ్రీనివాస్, సురేశ్, పద్మావతి, నిర్మల కుమారి, ఫాతిమా, జ్యోతి, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన ఆలయం

తుంగతుర్తి, డిసెంబర్ 12: మండల కేంద్రంలోని తూర్పుబజారులో గల మహాదేవర రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం శివస్వాముల ఇరుముడి వైభవంగా నిర్వహించారు. గురుస్వామి ఎర్ర హరికిషన్ కర్దమ ఆధ్వర్యంలో ఇరుముడి కట్టారు. అంతకుముందు ఆలయంలో గణపతి హోమం, రుద్రాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయం శివనామస్మరణతో మార్మోగింది.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కోదాడ రూరల్, డిసెంబర్ 12: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన పట్టణ పరిధిలోని సాయినగర్‌లో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన తొగరు సైదయ్య సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. అయ్యప్ప మాల ధరించిన ఆయన గురువారం శబరి యాత్రకు ఇరుముడి కట్టుకునేందుకు సూర్యాపేటకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. అదే సమయంలో ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి, పోలీసులకు, యజమానికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేసే సమయానికి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోని సుమారు రూ.30 లక్షల విలువైన సామగ్రి కాలి బూడిదైందని బాధితుడు తెలిపాడు.

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

కోదాడ రూరల్, డిసెంబర్ 12: పట్టణ పరిధి కట్టకొమ్ముగూడెం రోడ్డులోని ధరావత్ శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో గురువారం దాడులు చేసి వేముల నాగేశ్వరరావు, పిడమర్తి రవీందర్, ఊదర బాబు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు అనే నలుగురిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ రాము తెలిపారు. వారి నుంచి ఐదు సెల్‌ఫోన్లు, రూ.26,680 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడిలో పట్టణ ఎస్సై రంజిత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నేరేడుచర్ల, డిసెంబర్ 12: మండల పరిధిలోని పల్గంబండ తండా నుంచి అక్రమంగా తరలిస్తున్న 2.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ రవీందర్ నాయక్ గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్ల మండలం కమ్మంపాడు గ్రామానికి చెందిన కాండ్రకొండ శాంతమ్మ అనే మహిళ పలువురి నుంచి బియ్యం కొనుగోలు చేసి నెల 11న వాహనంలో తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. పుల్గంబండ తండా శివారులో వాహన డ్రైవర్ షేక్ నాగుల్ మీరాతో పాటు వేముల నాగరాజు అనే వ్యక్తులు 2.40 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడినట్లు పేర్కొన్నారు. బియ్యాన్ని సీజ్ చేయడంతో పాటు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలి

- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఫ్యాక్టరీ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ నాయకులు

మోతె, డిసెంబర్ 12: మండలంలోని రావిపహాడ్ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ ఎదుట సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో చేస్తున్న ధర్నాకు గురువారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా గ్రామాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీలను అనుమతించడం సరికాదన్నారు. ఫ్యాక్టరీ నిర్మిస్తే చుట్టూ పది కిలోమీటర్ల మేర ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, జిల్లా నాయకుడు కారింగుల వెంకన్న, కాంగ్రెస్ నాయకుడు పందిరి నాగిరెడ్డి, పొనుగంటి మల్లారెడ్డి, పాపిరెడ్డి, నరసింహారావు, సంగెం లింగయ్య, రవీందర్‌రావు, సీపీఎం మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, ఎస్‌కే.సయ్యద్, చిత్తలూరి లింగయ్య, టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సీపీఎం నాయకులు మల్లయ్య, వెలుగు మధు, రావిపహాడ్ రైతులు కాకి నారాయణరెడ్డి, కాకి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి'

నేరేడుచర్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి

సూర్యాపేట, డిసెంబర్ 12: స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీఓలు కోరారు. గురువారం ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓలు మాట్లాడారు. నూతనకల్‌లో ఎంపీడీఓ సునీత ఆధ్వర్యంలో, గరిడేపల్లిలో మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్, ఎంపీడీఓ సరోజ, తిరుమలగిరిలో ఎంపీడీఓ లాజర్, నేరేడుచర్లలో ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, పెన్‌పహాడ్‌లో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, నాగారంలో ఎంపీడీఓ కె.మారయ్య,అర్వపల్లిలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, చిలుకూరులో ఎంపీడీఓ గిరిబాబు, హుజూర్‌నగర్‌లో ఇన్‌చార్జి ఎంపీడీఓ లావణ్య, మఠంపల్లిలో ఎంపీడీఓ శ్రీనివాస్, చింతలపాలెంలో ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, టీడీపీ, బీఎస్పీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుని నిత్యకల్యాణం

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, డిసెంబర్ 12: మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారి నిత్యకల్యాణం గురువారం వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కల్యాణ మండపంలో కల్యాణం నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని ఆందోళన

వెంపటి రోడ్డులో ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు

తుంగతుర్తి, డిసెంబర్ 12: మండల కేంద్రంలోని వెంపటి రోడ్డులో గల డ్రైనేజీలో మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రోగాల పాలవుతున్నామని స్థానికులు గురువారం ఆందోళన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పనులు, మురుగు కాల్వల నిర్మాణం, మరమ్మతులు గురించి కూతవేటు దూరంలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పట్టించుకోవడం లేదని వాపోయారు. మురికి కాల్వల్లో పందులు సైర్వవిహారం చేస్తున్నాయని, నివాసం ఉండలేకపోతున్నామని, కనీసం అన్నం తినే పరిస్థితి లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేడని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి తమ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

టీజీబీ పేరుతో ఏపీజీవీబీ సేవలు

- మేనేజర్ గణేషన్ నటరాజన్

అర్వపల్లి, డిసెంబర్ 12: మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇకపై టీజీబీ పేరుతో సేవలందించనున్నట్లు మేనేజర్ గణేషన్ నటరాజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా 28 డిసెంబర్ నుంచి 31 డిసెంబర్ వరకు బ్యాంకింగ్ ఆన్‌లైన్ సేవలు, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం మొదలగునవి అందుబాటులో ఉండకపోవచ్చని తెలిపారు. అత్యవసరమైన లావాదేవీలను డిసెంబర్ 27వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని ఖాతాదారులకు సూచించారు.

'ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి'

హుజూర్‌నగర్, డిసెంబర్ 12: అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగరాజుయాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు గతంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టె నాగమణి, మన్నెం నాగరాజు, చికాకోళ్ల శ్రీనివాసచారి, గొట్టె ఆంజనేయులు, ఎ.విజయ్‌కుమార్, సునీత, ఝాన్సీ, హేమలత, షబానా, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 12: మండలంలోని టేకుమట్ల గ్రామంలో బుధవారం సాయంత్రం విద్యుత్ షాక్‌తో గేదె మృతిచెందింది. 6 నెలల క్రితం రూ.82 వేలు పెట్టి గేదెను కొనుగోలు చేశానని, టేకుమట్ల గ్రామ శివారులోని వెంకటాపురం దారిలో మేతకు కోసం వెళ్లిన గేదె 11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగిలి మృతిచెందినట్లు బాధితుడు జాల లింగయ్య తెలిపారు. ట్రాన్‌ఫార్మర్ దిమ్మె ఎత్తు తక్కువగా ఉండడంతో వైర్లు తగిలి గేదె మృత్యువాత పడిందన్నారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

'భగవద్గీత పఠనంతో మానసిక ప్రశాంతత'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 12: భగవద్గీత పఠనంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని శ్రీమద్భగవద్గీత మైసూరు దత్తపీఠం గణపతి సచ్చిదానంద స్వామి శిష్యురాలు బోనగిరి నాగలక్ష్మి అన్నారు. గీతా జయంతి వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో నిర్వహించిన సామూహిక భగవద్గీత పారాయణం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశంగుప్తా, బ్రాహ్మంగడ్డపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, యామ వెంకటేశ్వర్లు, బి.అశోక్, ఎన్.విద్యాసాగర్‌రావు, ఎన్.పాపిరెడ్డి, బి.విజయ్‌కుమార్, బి.మనోహర్, ఎం.లింగారెడ్డి, ముత్యాలమ్మ, నాగమణి, భాగ్యరేఖ, భవాని, మే